

# ఇదేం నాటకం!!

— త్రిలిఖిప్రియ & కొల్ల గోవింద రావ్

"సీ మై స్వీట్ బేబీ నౌ యూ నీడ్ నాట్ వర్రీ ఎబౌట్ యువర్ ఫ్యూచర్ అండ్ కెరీర్. దాని విషయం నేను చూసుకుంటాను. సో దాట్. నువ్వు వెల్ ట్రయిన్డ్ నర్సుగా బయటకు వెళ్తావు." జలజను దగ్గరకు లాక్కుంటూ అన్నాడు గుర్నాధం.

గుర్నాధం పట్టు విడిపించుకొని మంచం మీది నుంచి లేచి నిల్చుంది జలజ. బయటకు చూచింది.

డిమ్ లైట్ల మసక వెలుతురులో నిద్రపోతున్న హాస్పిటల్ వార్డులు... అంధకారపు దుప్పటిని కప్పుకొని గురకలాంటి హోరు పెడుతూ హాయిగా నిద్రపోతున్న సముద్రం... నిద్రపోతున్న అమ్మాయి నుదుటిపై చిందరవందరగా ఎగురుతున్న తల వెంట్రుకల్లా లేచి పడుతున్న కెరటాలు... దూరంగా లేబర్ రూమ్ నుంచి వినిపిస్తున్న నెప్పుల పడే ఆడమనిషి గావు కేకలు...

"వస్తాను సార్ మరి నా మార్కుల సంగతి మరచిపోకండి"

"నో... నో... బేబీ, నీకా భయం అక్కర్లేదు..."

గదిలోంచి బయటకు వచ్చింది జలజ. చలిగాలి జివ్వున తాకింది. వడివడిగా హాస్టల్ వైపు నడక సాగించింది. కుడి ప్రక్క చీకటిలో మార్చురీ గది. ఆ గదిలో మంచు గడ్డల్లో నిద్రపోతున్న నిర్జీవ శరీరాలకు కాపలా కాస్తూ కునికి పాట్లు పడుతున్నాడు వాచ్‌మేన్. పరీక్షలు దగ్గర పడ్డాయి గాబోలు. లేడీ మెడికోస్ హాస్టల్లోని గదులన్నీ దేదీప్యమానంగా వెలుగుతున్నాయి.

నైట్ డ్యూటీ గాబోలు, ఫస్ట్ ఇయర్ స్టూడెంట్ నర్సులు వార్డులకు వెల్తున్నారు. తెల్లని గౌనులు ... తెల్లని కేప్‌లు... మల్లె పూలలా ... శాంతి కపోతాలలా ... నడిచి పోతున్నారు.

"హుం. ఈ తెల్లని యూనిఫారాల్లో ఉన్నవాళ్లు మామూలు అమ్మాయిలు కారు. సున్నం కొట్టిన సమాధులు, బాండేజ్ తెలుపుదనం వెనుక దాక్కున్న భయంకర గాయాలు వీళ్ల హృదయాలు. ఆ సమాధుల్లో కుళ్ళిన విముకలాంటి వ్యధలు. ఈ తెల్లని యూనిఫారాల వెనుక నుంచి వస్తున్న వినిపించని నిట్టూర్పులు, చెప్పుకోలేని కన్నీటి బాధలు. దయనీయ గాథలు. ఇవేవి తెలుసుకోలేక, తెలియక ఊబిలో దిగబడినట్లు ఈ రొంపిలో అడుగు పెడుతున్నారు. ఫస్ట్. ఫైనలియర్‌కు రండి. అప్పుడు మీకూ తెలుస్తుంది ఇక్కడి లోటుపాట్లు...దాహపు చూపులు...కత్తెర బోనులు ... చట్టపు చట్రాలూ ..." నడుస్తున్న జలజ, వెళ్ళిపోతున్న జూనియర్స్ వైపు చూచి అనుకుంది మౌనంగా నిట్టూర్చింది.

హాస్టల్ మెట్లెక్కబోతూ తలెత్తి చూసింది. ఎదురుగా వున్న గోడ మీద పడుతుంది పోర్టికోలోని లైటు. గోడ మీద క్రొత్తగా రాసిన అక్షరాలు దీపం కాంతిలో కనిపిస్తున్నాయి.

"ఒరేయ్ ట్యూటర్లూ. నర్సింగ్ స్టూడెంట్లు పాసవ్వాలన్నా, వాళ్లకు మార్కులు పడాలన్నా వాళ్ళు మీ పక్కల్లోకి రావాలి. మరి మీ......"

ఎవడు రాసాడో గాని నా మనసులోని మాటనే, నేను గుర్నాధం దగ్గర ధైర్యం చేసి అనలేని మాటలనే రాసాడు అనుకుని చిన్నగా నవ్వుకుంది జలజ.

నర్సెస్ హోసలు గోడలమీద, హాస్పిటలు గోడల మీదా అలాంటి రాతలు తరచు ప్రత్యక్షమౌతుంటాయి. వెంటనే వాటిని చెరిపించేసారు అధికారులు. అయినా మరి కొన్ని రోజుల్లో కొత్త స్లోగన్స్ వెలుస్తుంటాయి.

గది చేరి మంచం మీద చేరబడిన జలజకు నిద్రరాలేదు. ఆమె మనసు గతం లోనికి పరుగు తీసింది.

"అప్పటికి జలజకు ఆరు యేళ్ళ వయసుంటుంది వాళ్ళమ్మ పురిటి కోసం హాస్పిటల్లో చేరింది. తల్లిని చూడ్డానికి ప్రతి దినం సాయంత్రం వేళ తండ్రితో వెళ్ళేది జలజ తెలని బట్టలు తొడుక్కొని వార్డులలో అటూ ఇటూ తిరుగుతున్న నర్సులను కళ్ళింత చేసుకొని చూచేది. వాళ్ళతో నవ్వుతూ మాట్లాడేది. నిజానికి, కొత్తగా పుట్టిన తమ్ముడ్ని గాని, హాస్పిటల్లో ఉన్న తల్లిని గాని చూడాలన్న ఆరాటం కన్న అన కిష్టమైన నర్సులను చూడాలన్న ఉబలాటంతోనే రోజూ హాస్పిటల్‌కు పోయేది. పెద్దైతే తానూ నర్సు ఉద్యోగం చెయ్యాలన్న కోరిక ఆమె చిన్నారి హృదయంలో అప్పుడే ఉదయించింది. అదేమిటోగాని తెల్లని బట్టలు తొడుక్కునే వాళ్ళంటే ఆమెకు పిచ్చి అభిమానం. అందుకే తండ్రిని పోరు పెట్టిమరీ కేథలిక్ కాన్వెంటులో చేరింది — పొడుగైన వైట్ గౌన్స్ తొడుక్కున్న టీచర్ల పాఠాలువినాలని. నాకు జ్వరం వస్తే ఎంత బాగుణ్ణు. ఎంచక్కా ఎన్నో రోజులు హాస్పిటల్లో నర్సులతో మాట్లాడుతూ కాలం గడిపే య్యొచ్చు" అనుకొనేది.

ఆలోచనల నుంచి తేరుకునేసరికి చివర్లో ఒకమ్మాయి తన బాయ్ ఫ్రెండుకు గుడ్ నైట్ చెప్పి మెల్లగా తన రూమ్‌లోనికి జారుకుంది. ఎవడో అబ్బాయి ఆ అర్ధరాత్రి వేళ గోడఎక్కి ఏదో రూమ్‌లో మన్న అమ్మాయికు సైగలు చేస్తున్నాడు.

"ఛీ. ఛీ. మా బ్రతుకులు చివరకెలా తగలబడ్డాయో." అంటూ నిట్టూర్చింది జలజ.

ఒకసారి స్టాకింగ్స్ కొనుక్కోడానికి వెళ్ళినప్పుడు అక్కడ సేల్స్‌మాన్ అన్న మాటలు గుర్తుకొచ్చాయి.

"స్టాకింగ్స్ కావాలా? నర్సెస్ స్టాకింగ్సా?"

"అవును."

"మీరెన్నో ఇయర్?" స్టాకింగ్స్ చూపిస్తూ అడిగాడు సేల్స్‌మాన్.

"ఫైనలియర్"

"ఓ. ఫైనలియరా. మరి ఒంటరిగా వచ్చారేంటి? ఎవరూ తోడు రాలేదా?"

"వ్వాడు యూ మీన్?"

"నో. నో. నథింగ్. ఏం లేదు. మీతో పాటు మీకో ఫ్రెయినీస ఎవరూ రాలేదా?" వెకిలిగా నవ్వుతూ సర్ది చెప్పుకున్నాడు.

మెట్లు దిగుతుంటే వెనుక నుంచి వినిపించిన వెకిలి నవ్వులు ఆమె చెవుల్లో గింగురు మన్నాయి.

"ఈ మెడికల్ లైనే ఇంత. ఇలా తగలబడి ఏడుస్తుంది. పాపం. ఏదో మానవసేవ చెయ్యాలని, ఏవేవో ఆశయాలతో, ఆశలతో వస్తారు ట్రెయినింగుకు అమ్మాయిలు. వాళ్ళకు ఎదురైన పరిస్థితులు వేరుగా ఉంటాయి. వార్డుల్లో ఉంటే డాక్టర్ల ఆకలిచూపులు...చావడానికి సిద్ధంగా ఉన్న పేషెంటు కూడా చెడిపోయిన వాళ్ళను చూచినట్లు చూస్తారు. తమకూ అవకాశం వస్తేనో అని అనుకుంటారు. ఎక్కడ చూసినా నిరసన, చిన్న చూపు. మార్కులు పడాలన్నా, ట్రెయినింగు సాఫీగా పూర్తవ్వాలన్నా ఇన్‌స్ట్రక్టర్ల 'కోరిక' తీర్చాలి. ఎదురుతిరిగి వెళ్ళిపోవాలంటే ముందరికాళ్ళకు బంధంలా బాండు. ప్రభుత్వానికి రాసిచ్చిన బాండు. కనీసం అమ్మాయిలకు ట్రెయినింగివ్వడానికి కేవలం ఆడవాళ్ళనే ఇన్‌స్ట్రక్టర్లుగా నియమించే ఉద్దేశ్యం ఎందుకు అధికార్లకు కలగ లేదో? ఈ ఏడుపంతా అరణ్యరోదన..." అని ఆలోచించి ఆలోచించి దుఃఖంతో నిద్రలోనికి జారుకుంది జలజ.

## 2

"అమ్మాయికి పెళ్ళి చెయ్యాలి. డిగ్రీ పాసయింది పైగా ఉద్యోగం కూడా చేసు కుంటుంది. త్వరగా ఓ మంచి సంబంధం చూసి పెళ్ళి చేసెయ్యాలి." సిగరెట్టు పొగను రింగులుగా వదులుతూ ఆలోచిస్తున్నాడు గుర్నాథం.

"ట్రింగ్...ట్రింగ్..." ఫోన్ మోగింది.

పడుకున్నవాడు లేచి వెళ్ళి రిసీవర్ అందు కున్నాడు గుర్నాథం. అటు నుంచి స్త్రీ కంఠం వినిపించింది.

"హలో... హాస్పిటలేనా? గుర్నాథం గారిని పిలుస్తారా?"

"నేనే గుర్నాథం మాట్లాడుతున్నా. మీరెవరు?"

"మీ అమ్మాయి వర్క్ చేస్తున్న ఆఫీస్ రిసెప్షనిస్టుని. మీ అమ్మాయికి చాలా సీరియస్‌గా ఉంది..."

"మా అమ్మాయికా? ఏమిటది?... ఏమైంది?"

"ఉన్నట్టుండి కడుపు నెప్పి వచ్చింది. లుంగలు చుట్టుకుపోతుంది. మా మేనేజర్



నెలకు రు. 1000 సంపాదించండి
ఎలక్ట్రిక్ గైడు రు. 10, ఫొటోగ్రఫీ రు. 5, రేడియో గైడు రు. 10, వివాహ జీవితము 100 బొమ్మలతో రు. 6, మెడికల్ సెక్సు గైడు 88 బొమ్మలతో రు. 8, డ్రాయింగ్, పెయింటింగ్సు గైడు రు. 8, టైలరింగ్ & కటింగ్ రు. 6, 350 ఎంబ్రాయిడరీ డిజైన్సు రు. 8, సబ్బు తయారీ రు. 5, 300 కుటీర పరిశ్రమ గైడు రు. 12.
ప్రతి ఒక్కటి పోస్టేజి రు. 1—50.
ILFA BOOK DEPOT ALIGARH 25

డా. పి.వి.కె. రావ్, B.A. సెక్సు స్పెషలిస్ట్

వైద్య విద్వాన్— వైద్యాచార్య హస్త ప్రయోగం వలన కలిగిన బలహీనత, అంగము చిన్నదగుట, శీఘ్రస్ఖలనము, శుక్లనష్టము సుఖరోగములు, మూత్ర వ్యాధులకు శాస్త్రీయ చికిత్స, పోస్టుద్వారా కూడా చికిత్స గలదు.
రావూస్ క్లినిక్,
టి.బి. రోడ్, తెనాలి, పిన్ : 700.

మన్ననకు ప్రసిద్ధిచెందినవి
అశోకా పెన్స్ & బాల్ పెన్సు
REGD. No.
అశోకా పాళీలు
లాంగ్ లైఫ్ పాయింట్లతో
తయారుచేయబడుచున్నవి.
అశోకాపెన్ వర్క్సు, తెనాలి. (ఆంధ్ర)

దేహపుష్టికి
ఆరోగ్యానికి
పండిత-డి గోపాలాచార్యులవారి
జీవామృతం
1898 నుండి ప్రసిద్ధి గాంచినది
ఆయుర్వేదాశ్రమం
(ప్రైవేట్) లిమిటెడ్
మదరాసు-17.

# ఇదేం? నాటకం !!

గారు వర్కింగ్ హోమ్ లో విజిట్ చేసారు...”

“ఏ వర్కింగ్ హోమ్ ?”

“......సారీ గాభరాలో కనుక్కోడం మరచిపోయాను. ఆ మేనేజర్‌గారు వర్కింగ్ హోమ్ నుంచి ఇప్పుడే తిరిగొచ్చారు. మీరు వెంటనే రండి. ఆయన మీకోసం ఎదురు చూస్తున్నారు. డైరెక్ట్‌గా ఆయన ఛాంబర్స్‌కు వచ్చేయండి. మిమ్మల్ని ఆయనే తీసుకెళ్తారు...”

“హలో... హలో...”

“......” నో రిప్లై. ఫోన్ క్లిక్‌మని డిస్‌కనెక్టయి పోయింది.

“ఒక్కగానొక్క కూతురు. బింతో ఆరోగ్యంగా ఉందే? ఇదేమిటి? అకస్మాత్తుగా కడుపు నొప్పి?” అతడి మనసులో పదేపదే అదే ప్రశ్న.

“బహుశా ఎపెండిసైటిస్ కావచ్చు.” అతడి మెడికల్ మైండు జవాబిచ్చింది.

గబగబ రోడ్డు మీదకు వచ్చాడు. టాక్సీ కోసం అయిదు నిమిషాలు వెయిట్ చేసాడు. అంతలో వచ్చిందో టాక్సీ. అడ్రస్ చెప్పి పొమ్మన్నాడు.

* * *

విశాలంగా ఉంది ఆఫీస్ బిల్డింగ్. లిఫ్ట్ ఎక్కి అప్‌స్టైర్స్ చేరుకున్నాడు గుర్నాధం. మేనేజర్ రూమ్ వైపు వడివడిగా అడుగులు వేశాడు.

“ఛీ. ఛీ దుర్మార్గుడా. బ్రూట్. నీకు సిగ్గులేదూ? మేనేజర్‌వై యుండి ఇలాంటి నీచపు పనికి పాల్పడుతావా? నీతిపి మాటల వెనుక ఇంతటి విషం దాగుందని తెలుసుకోలేకపోయాను. తెలుస్తే నీ రూమ్‌కే వచ్చుండే దాన్ని కాను...”

“యవ్వనంతో మిడిసిపడుతున్న అపురూప లావణ్య వారి తిలకమా ! యువర్ ఏంగర్ ఐస్ ఛార్మ్స్ యువర్ బ్యూటీ! ఓహ్... వండర్‌ఫుల్... మార్వెలస్... రోజు రోజుకూ నీ బ్యూటీ నా డ్యూటీనే మరిపింప చేసి నన్ను నాటీ బోయ్‌ని చేస్తుంది. స్వీట్ డోన్ట్ మేక్ డిలే. కమ్. కమ్. టాగోర్ ఏమన్నాడో తెలుసా? ప్లక్ దిస్ ఫ్లవర్... డిలే ఇట్ నాట్ ... అన్నాడు. కమ్. అలా నిన్ను సన్మానిస్తాను. కమ్, కోపరేట్ విత్ మీ...” మేనేజర్ కన్నులు కైపుతో ఎరుపెక్కాయి. ఆకలిగొన్న సింహంలా లేడివంటి సునీతపై పడ్డాడు. ఆమె భయకంపితురాలై గడగడ వణికిపోతోంది. అతడి చేతిలో చిక్కిన పైట చెంగును లాక్కోడానికి విశ్వ ప్రయత్నం చేస్తుంది. దీనంగా మేనేజర్ని అర్థించింది, ప్రార్థించింది.”

అప్పుడే ఆ గదిముందుకు వచ్చాడు గుర్నాధం. డోర్ గ్లాస్ గుండా లోపల జరుగుతున్న అఘాయిత్యం చూసాడు. ఆవేశంతో పిడికిళ్ళు బిగుసుకున్నాయి. పళ్ళు పటపట కొరుకుతూ తలుపుల్ని రేష్‌గా తోసుకొని గదిలోకి ఉరికాడు. తండ్రిని చూడగానే సునీత మేనేజర్ పట్టు విడిపించుకొని, బట్టలు సవరించుకొని బావురుమంది.

“ఒరేయ్...స్కౌండ్రల్. నువ్వు నివ్వుతో చెలగాట మాడుతున్నావురా ... నిన్నూ ... నిన్నూ...” గుర్నాధం చేతులు మేనేజర్ గొంతుపై బిగుసుకున్నాయి.

“వెల్‌డన్ మిస్టర్ మేనేజర్ ...” వెనుక నుంచి స్త్రీ కంఠస్వరం, చప్పట్లు కొట్టిన శబ్దం విని వెనక్కు తిరిగి చూసాడు గుర్నాధం.

“ఆఁ నువ్వా ?!” మేనేజర్ పీకమీద నుంచి చేతులు తీసివేసాడు గుర్నాధం.

“అవును. నేనే” అంది ఆమె.

“ఏం? ఆగిపోయావ్? చంపు. నీ కసి తీరా చంపు ఆ మేనేజర్ని. కాని మిస్టర్ గుర్నాధం ఒక్క మాట విను. అతణ్ని చంపే ముందు నువ్వు మొదట ఆత్మహత్య చేసుకో!”

“జలజా! ఏమిటా మతిలేని మాటలు?” ఆయోమయంగా చూస్తూ అరిచాడు గుర్నాధం.

“మతిలేని మాటలు నావి కావు. అసలు మతిపోయింది నీకు. అసలు ఆ మేనేజర్ చేసిన దాంట్లో తప్పేముంది?”

“కనబడ్డంలేదా? అమాయకురాలైన నా కూతుర్ని వంచించాడు. అత్యాచారం చేయబోయాడు.”

జలజ నవ్వింది. విరగబడి నవ్వింది.

“ఏం గుర్నాధం? నీ కూతురని బాధగా వుందా? పదేళ్ళు వెనక్కుపోయి చూడు. ఎందరు నీ చేతుల్లో నలిగిపోయా రో! ఏం గుర్నాధం మాట్లాడవే? నీ కూతురు దేవ

లోకంనుంచి దిగివచ్చింనా? వాళ్లంతా కోరికలు తీర్చడానికి వచ్చిన అప్సరసలా? స్వంత కూతుర్ని ఎవడూ కన్నెత్తి చూడకూడదు. వన్నెత్తి మాట్లాడకూడదు. కాని పరాయి ఆడాళ్ళందరూ నీకు కావాలి?! అధికారం, అవకాశం ఉంటే ఎవరైనా ఏదైనా చేస్తారు. ఆ రోజు ఆ అవకాశం నీకు వచ్చింది. ఈ రోజు ఆ అవకాశం మేనేజర్‌కు వచ్చింది...''

''జలజా!'' కుప్పకూలిపోయాడు గుర్నాథం!

''గుర్నాథం గారూ. మీ తప్పు మీకు తెలియచేసి మీకు కనువిప్పు కలిగించాలనే నేనీ నాటకం ఆడించాను. ఈ మేనేజర్ నా తమ్ముడు. ఆనాడు నేను బలి ఐనానంటే దానికి కారణం వీడి భవిష్యత్తే. మిమ్మెదిరిస్తే నేనూ, నా తమ్ముడూ పేదరికంలో క్రుంగాలి. నాకు ఉద్యోగం లేకపోతే ఆకలితో మాడి చావాలి. వీడికి భవిష్యత్తు ఉండదు...''

''నా తప్పు ఒప్పుకోడానికి మాటలు రావడంలేదు జలజా...'' గుర్నాథం సిగ్గుతో తల దించుకున్నాడు.

''మరో విషయం వింటే మీరు ఆశ్చర్యపోతారు. మురళీ, సునీతా ప్రేమించుకున్నారు. ఆ విషయం నాకు చెప్పాడు మురళి. నేను సునీతతో మాట్లాడాను. అప్పుడు తెలిసింది ఆమె మీ కూతురని. ఆమెతో నా కథ చెప్పాను. మీకు బుద్ధి చెప్పాలని మేం ముగ్గురం ఈ నాటకమాడాం.''

గుర్నాథం మాట్లాడలేక పోయాడు. ఆనందంతో, పశ్చాత్తాపంతో, సిగ్గుతో కూడిన ఓ వింత అనుభూతి పొందాడు. కన్నకూతురి ముందే బైటపడ్డ తన అసలు రంగు. చిలకా గోరింకల్లా ఎదురుగా నవ్వుతూ నిల్చున్న మురళీ, సునీతలను ఆనందంగా చూసాడు.

అతడి కళ్ళ నుండి రెండు కన్నీటి చుక్కలు రాలిపడ్డాయి. అవి ఆనంద భాష్పాలో, పశ్చాత్తాపపు కన్నీళ్ళో మరి!

## విజయ గంధం

దసదా ద్దాదస దాసదా దసదసాదాద్దాసి దాద్దాసదా
దసపాప్పా దపపాగ పాప్పదపసా దాపాధగాగ్గాధపా
రిసగారి సరిగాగ్గపా గరిగ రీరి సాధ సాస్సా ధసా
దసరా మోహన రాగమ్మై విజయ గంధం బూయు కాకొక్కిల్
రసికుల్ మెచ్చగ వచ్చె నే డదిగో పారావార శ్రీరాపిత్మై

— ప్రతికంఠం జగన్ మోహన్ రాజు.

